## ఓటే వజ్రాయుధం ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును కాపాడుకోవాలి

**పెండ్యాల గ్రామంలో పర్యటించిన కిచ్చెన్న**



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** ప్రజాస్వామ్యానికి సంక్షేమ పథకాలకు ఓటే వజ్రాయుధని ప్రతీ ఓటరు తమ ఓటుహక్కును కాపాడుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఆగస్టు 3న ఎస్ఐఆర్ ఓటర్ల సమగ్ర ప్రత్యేక సవరణ ముగుస్తున్నందున మహేశ్వరం మండల పరిధిలోని పెండ్యాల గ్రామంలో కిచ్చెన్న పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ లో 100 శాతం ఓటర్ల జాబిత అప్ డేట్ కావాలని డీఎల్ ఏలకు, పార్టీ నూతన అధ్యక్షులకు, సర్పంచ్ లకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కె ఎల్ ఆర్ పలు సూచనలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన దొంగ ఓట్లను ఏరి పారేయాలని పిలుపునిచ్చారు. పట్టణం , సొంతూరులో ఏదోఒక చోట మాత్రమే ఓటు ఉండాలని మరోసారి సూచించారు. చనిపోయిన వారి వివరాలను సైతం నమోదు చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సజావుగా కొనసాగుతుందని కిచ్చెన్నగారు చెప్పారు. ఓట్లను అస్త్రంగా చేసుకుని హస్తం పార్టీ నేతలు, కార్యకర్తల ఓట్లను తొలగించేందుకు బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మరో పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలంటే ఇప్పుడు జరుగుతున్న ఓటర్ల సమగ్ర ప్రత్యేక సవరణలో పాల్గొని బి ఎల్ ఓలకు సహకరించాలని లక్ష్మారెడ్డి కోరారు.

## విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్**



**మన తొలివెలుగు,** గోషామహల్ ప్రతినిధి సంకర్షణ. గోషామహల్ గన్‌ఫౌండ్రీ డివిజన్, బడి చౌడీలో శనివారం ట్వింకిల్ స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్ గోపి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. సమాజ సేవలో భాగంగా విద్యకు చేయూతనిచ్చే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు విద్యా అవకాశాలు మరింత చేరువయ్యేలా ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ట్వింకిల్ స్టార్ ఫౌండేషన్ చైర్మన్ గోపి యాదవ్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో చదువుతున్న విద్యార్థులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్య, ఆరోగ్యం, సామాజిక సేవలకు సంబంధించిన మరిన్ని కార్యక్రమాలను చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చంద్ర మోహన్ యాదవ్ (కాంటెస్టెడ్ కార్పొరేటర్), బద్దం సతీష్ గౌడ్ (జనరల్ సెక్రటరీ, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్), చేతనే కుమార్ (జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి), వినోద్ కుమార్ (సీనియర్ కాంగ్రెస్ నాయకుడు), యాదవ్ (డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు) తదితరులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆయుధ నైపుణ్యంతోనే ప్రజలకు భద్రత..

**జిల్లా ఎస్పీ సునితా రెడ్డి**

**పోలీసులకు ఆయుధ వినియోగంపై పట్టు తప్పనిసరి**

**10వ బెటాలియన్‌లో వనపర్తి పోలీసుల ఫైరింగ్ శిక్షణ పూర్తి**





**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో:** ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు పోలీసులకు ఆయుధాల వినియోగంపై పూర్తి నైపుణ్యం ఉండాలని వనపర్తి జిల్లా ఎస్పీ సునితా రెడ్డి అన్నారు. శనివారం ఎర్రవల్లిలోని 10వ బెటాలియన్‌లో వనపర్తి జిల్లా పోలీసులకు నిర్వహించిన రెండు రోజుల వార్షిక ఫైరింగ్ శిక్షణ ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎస్పీ స్వయంగా పాల్గొని అధికారులతో కలిసి ఫైరింగ్ చేసి తమ నైపుణ్యాన్ని పరీక్షించుకున్నారు. ఫైరింగ్‌లో ప్రతిభ చూపిన సిబ్బందిని అభినందించారు. ?ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసులు శారీరక దృఢత్వం, వృత్తిపరమైన క్రమశిక్షణతో పనిచేసి శాఖ ప్రతిష్ఠను పెంచాలని పిలుపునిచ్చారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, రోజూ వ్యాయామం, క్రమం తప్పకుండా హెల్త్ చెకప్‌లు చేయించుకోవాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, ఆర్ఐ అప్పలనాయుడు, ఆర్ఎస్సై వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా.. విద్యార్థుల పోరాట విజయమే!



**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతినిధి** పబ్బు ప్రవీణ్ పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చెయ్యాలని విద్యార్థులు యువత పోరాటలకు తలోగ్గిన విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయడం విద్యార్థుల విజయమని, దేశ భవిష్యత్తుకు శుభపరిణామని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. ఆయన మోత్కూర్ లో ప్రకటన చేస్తూ, ప్రభుత్వం ఉపయోగించిన లాఠిలు మరియు అణచివేత చర్యలను సైతం ఎదుర్కొని వివిధ వర్గాలప్రజలు సంస్థల మద్దత్తుతో దేశ విద్యార్థులు యువత ప్రదర్శించిన దృఢసంకల్పం పోరాట ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని యువత చూపిన పట్టుదల ధైర్యం భారత ప్రజాస్వామ్యనికి శుభసూచికమని అన్నారు. పదే పదే జరుగుతున్న పేపర్ లీకులకు ప్రధానంగా బాధ్యత వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని కూడ రద్దు చెయ్యాలని, వాణిజ్యాకరణ కేంద్రికరణ మతతత్వాన్ని ప్రధానంశాలుగా కలిగిన జాతీయ విద్యావిదానాన్ని 2020 ని కూడ రద్దు చెయ్యాలని కోరారు.

## పోలీసు సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం





**మన తొలి వెలుగు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ :** జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఆదేశాల మేరకు డివిజన్ పోలీసు సిబ్బందికి యాదగిరిగుట్టలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్లో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్కే, కామినేని హాస్పిటల్, చావా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 141వ శిబిరంలో నిపుణులైన వైద్యులు పోలీసు సిబ్బందికి సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. ప్రజల రక్షణ కోసం నిత్యం అవిశ్రాంతంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది ఆరోగ్యం, శ్రేయస్సును పరిరక్షించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని పోలీసు సిబ్బంది క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ, డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు, ఆర్కే హాస్పిటల్‌కు చెందిన డా. రాజ్‌కుమార్, యాదగిరిగుట్ట సీఐ భాస్కర్, యాదగిరిగుట్ట రూరల్ సీఐ శంకర్, ఆలేరు సీఐ యలాద్రి, యాదాద్రి డివిజన్‌కు చెందిన ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 28 వార్డు ఉప్పలమ్మ గుడి అభివృద్ధి కమిటీ ఏర్పాటు



**మన తొలి వెలుగు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ :** భువనగిరి పట్టణంలోని 28 వార్డులో మీనా నగర్ కాలనీలో గల ఉప్పలమ్మ గుడి అభివృద్ధికి, బోనాల పండుగ నిర్వహణకై శనివారం 28 వార్డు కౌన్సిలర్ సూదగాని సరిత రాజు గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 28 వార్డు పెద్దలు పాల్గొని ఈ సంవత్సరం బోనాల నిర్వహణకు కమిటీ ఎన్నుకున్నారు. వచ్చే నెల ఆగష్టు 2వ తేదీ, ఆదివారం రోజున బోనాలు నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డిని కలిసి బోనాల పండుగకు మున్సిపల్ తరపున తగు ఏర్పాట్లు చేయాలని వినతిపత్రం ఇచ్చారు.బోనాల నిర్వహణకు ఏర్పాటుకై 28 వార్డు కౌన్సిలర్ సూదగాని సరిత రాజు గౌడ్ ని గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నుకొన్న కమీటిలో కార్యనిర్వాహక అధ్యక్షుడుగా బండారు బాలరాజు, ఉపాధ్యక్షులుగా దొంత లక్ష్మణ్, తాంగేళ్లపల్లి లక్ష్మణాచారి, పెండెం వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా పాదరాజు సునీల్, కోశాధికారిగా కుసుమ సాయితేజ, కార్యదర్శులుగా 9 మంది కరిపే సురేష్, నానంచర్ల శివ, హిరేకార్ నాగరాజు, రూపేష్ సాహు, హీరేకార్ అమర్, సూదగాని భగత్ చంద్ర, వడిచెర్ల ప్రదీప్, మామిడి పరమేష్, కర్ర సతీష్లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ కౌన్సిలర్ రత్నపురం బలరాం, బీజేపీ నాయకులు సుర్వి శ్రీనివాస్, రత్నపురం శ్రీశైలం, ఎల్లేటి శివారెడ్డి, వినోద్, సుర్వి మణికంఠ పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ పాలన నిర్ణయాలు, చట్టాలు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాయి



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** ప్రధాని మోదీ పాలన నిర్ణయాలు, చట్టాలు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాయని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కొలన్ శంకర్ రెడ్డి ప్రధానమంత్రి మోదీని కొనియాడారు. ఆయన ఇంటి వద్ద బీజేపీ సీనియర్ నాయకులు సత్యప్రకాశ్ సింగ్ , దామోదర్ రెడ్డి తో సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రజలకు కూడా బీజేపీ డబల్ ఇంజన్ ప్రభుత్వం ఎందుకు అవసరమో వివరించారు. దేశాన్ని కాపాడుకోవడానికి, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి బీజేపీ ప్రభుత్వం తప్పనిసరి అని స్పష్టం చేశారు. దేశాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కొలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ దేశ వ్యతిరేక శక్తులు దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలో భాగంగా, అప్రజాస్వామికంగా మోదీ ప్రభుత్వాన్ని బద్నా చేసే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. భారతదేశ నవనిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిస్తూ, రాబోయే కాలంలో తెలంగాణలో బీజేపీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన డిపిఓ



**మన తొలివెలుగు ఇబ్రహీంపట్నం ప్రతినిధి** సిహెచ్ రాజు , యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ శనివారం నాడు పరిశీలించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం , గ్రంథాలయం , పాఠశాల పెయింటింగ్ , జాతీయ రహదారిపై స్ట్రీట్ లైట్లు , సిసిరోడ్లు , అండర్ డ్రైనేజ్, పనులను పరిశీలించారు. పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. హరితహారం మొక్కలు వచ్చే వన మహోత్సవం లో విధిగా మొక్కలు నాటి వాటినీ సంరక్షించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ పి ఓ సాధన, ఎంపీఓ శ్రీలత,పంచాయతీరాజ్ ఏఈ సూర్యవంశీ , పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ , కారోబార్ చెల్లి ప్రవీణ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## డివిజన్ పరిధిలో పార్టీ బలోపేతానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి





**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** డివిజన్ పరిధిలో పార్టీ బలోపేతానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి తెలిపారు. డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడికి శాలువాతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ సూచనలు మేరకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలన్నారు. శు భాకాంక్షలు తెలిపినందుకు ధన్ రాజ్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ పురోగతికి అంకితభావంతో పనిచేస్తానని, పార్టీ సూచనలు మేరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ చిక్కుళ్ళ శివప్రసాద్ ,డివిజన్ జనరల్ సెక్రటరీ ఇమ్రాన్ అలీ, యూత్ ప్రెసిడెంట్ యూనుస్, సీనియర్ నాయకులు షఫీ భాయ్, జనార్దన్ గౌడ్, కరీం, రాజశేఖర్, అప్పారావు,మహిళా ప్రెసిడెంట్ అరుణ, సుశీల, రవళి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

